మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 174
పేజీలు : 3

సోమవారం 19 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు

- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం




**టీ మీడియా,జనవరి 18, మేడారం:** మేడారంలోని హరిత హెూటల్?లో తెలంగాణ మంత్రివర్గ సమావేశంజరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన . హైదరాబాద్ బయట కేబినెట్ సమావేశం జరగడం చరిత్రలో ఇది మొట్టమొదటిసారి. మేడారం మహాజాతర సందర్భంగా సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో కేబినెట్ సమావేశం నిర్వహించాలని రేవంత్? రెడ్డి నిర్ణయించిన సంగతి తెలిసిందే. తెలంగాణలో మరో కీలకమైన ఎన్నికల సమరానికి.. సమయం దగ్గరపడుతోంది. ఇప్పటికే గ్రామపోరులో గర్జించిన ప్రధాన పార్టీలు.. ఇప్పుడు పురపాలికల్లోనూ సత్తాచాటేందుకు ఉవ్విళ్లూరుతున్నాయ్. ఈ విషయంలో అధికారపార్టీగా ముందువరసలో ఉన్న అధికార కాంగ్రెస్.. రిజర్వేషన్లు కూడా ఖరారు చేసి, కదనరంగంలోకి దూకేసినట్టే కనిపిస్తోంది.రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుంది. జిల్లాల పునర్విభజనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రిటైర్డ్ జడ్జీతో కమిషన్ ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కేబినెట్‌లో 18 అంశాలపై చర్చ జరిగింది. మేడారంలో శాశ్వత భవనాల నిర్మాణాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

# నా రాజకీయ ప్రయాణం ఖమ్మం లోనే



## కేసీఆర్ టీడీపీపై కక్షగట్టారు | ఎన్టీఆర్ స్ఫూర్తితో సన్నబియ్యం

- సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, జనవారి18 , ఖమ్మం రూరల్ :** నా రాజకీయ ప్రయాణం మొదట ఖమ్మం జిల్లాలోనే మొదలు పెట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు . తెలంగాణలో టీడీపీ ఉండొద్దని కేసీఆర్ కక్షకట్టి ఆ పార్టీ నాయకత్వాన్ని దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాచలానికి రూ.100 కోట్లు ఇస్తానని చెప్పి మాజీ సీఎం కేసీఆర్ ఏమీ ఇవ్వలేదు సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వంలో భద్రాచలంలో భూసేకరణ జరుగుతోందని తెలిపారు. భద్రాచలాన్ని అయోధ్యను తలపించేలా అద్భుతంగా పునఃర్మిస్తామన్నారు. త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి బీఆర్ఎస్‌ను బొందపెట్టాలని విమర్శించారు. 2023 నుంచి 2034 వరకు అధికారం కాంగ్రెస్‌దేనని జోస్యం చెప్పారు. పదేళ్లు ఇందిరమ్మ రాజ్యం, పేదల ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో బీజేపీ ఆనవాళ్లు లేవని, బీజేపీని ఖమ్మంలోకి రాలేదని, ఆ జిల్లా ప్రజలు మొదటి నుంచి బీజేపీని నిషేధించారని సీఎం అన్నారు.

**పేదవారికి ఇల్లు ఇచ్చే బాధ్యత మాదే**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎవరికైనా డబల్ బెడ్‌రూమ్ ఇల్లు వచ్చిందా? అని సీఎం ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినట్లు తెలిపారు. పేదలకు ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం చూసుకుంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పేదవాడిపై కుట్ర చేసి ఇళ్లు ఇవ్వకుండా అడ్డుకుందని నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వం వారి మోచేతి నీళ్లు తాగాలి అన్నట్లుగా వ్యవహరించిందని ఘటుగా వ్యాఖ్యానించారు.తన పెట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 2007-08లో ఖమ్మం జిల్లా మధిరలోని కొన్ని గ్రామాల్లో టీడీపీ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేవరకు ఖమ్మం జిల్లా ప్రజలు తనకు అండగా నిలబడ్డారని అన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు రావాలంటే ఉన్నవాళ్లలో ఎవరో చనిపోవాలనే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు లక్షలాది రేషన్ కార్డులను పేదలకు అందించినట్లు తెలిపారు. ఇంకా రాష్ట్రంలో ఎవరికైనా రేషన్ కార్డు రాకపోతే జారీ చేస్తామన్నారు. సన్న బియ్యం అందించి పేదవాడి ఆకలి తీర్చాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

**ఆయన ఆశయాలను సాధించడమే**

ఇవాళ నందమూరి తారక రామారావు వర్ధంతి అని ఆయన ఆశయాలను సాధించడమే ఘన నివాళి అని చెప్పారు. మదరాసీలుగా ఉన్న తెలుగువారికి ఎన్టీఆర్ ప్రత్యేక గుర్తింపు తెచ్చారని, రూ.2 బియ్యంతో పేదోడికి తెల్లన్నం తినే అవకాశం కల్పించారని గుర్తుకుచేసుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తామూ పేదోడికి సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. తెలంగాణలో ఎన్టీఆర్ అభిమానులు, చంద్రబాబు సహచరులు ఉన్నారని తెలిపారు.

**కేసీఆర్ టీడీపీపై కక్షగట్టారు**

తెలంగాణలో టీడీపీ ఉండొద్దని కేసీఆర్ కక్షకట్టి ఆ పార్టీ నాయకత్వాన్ని దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను 100 మీటర్ల గొయ్యితీసి పాతిపెట్టడమే ఎన్టీఆర్‌కు నివాళి అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు గద్దెలు దిగాలి, ఊళ్లలో బీఆర్ఎస్ గద్దెలు కూలాలని విమర్శించారు. బీఆర్?ఎస్? పార్టీని భూస్థాపితం చేయడమే ఎన్టీఆర్‌కు మనం ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. రైతులకు 9 గంటల కరెంట్ ఇచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదే అని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్?ను పేద ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు.

**362 కోట్ల పనులకు శంకుస్థాపన**

ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలో దాదాపు 362 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మున్నేరు నుంచి పాలేరు లింక్ కెనాల్, ఏదులాపురంలోని జేఎన్‌టీయూ కళాశాలకు శంకుస్థాపన చేశారు. కూసుమంచిలో వంద పడకల ఆసుపత్రి, మద్దులపల్లిలో నూతన మార్కెట్ యార్డు, నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఏదులాపురం నర్సింగ్ కాలేజీని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వాకిటి శ్రీహరి ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## తప్పుడు కథనాలతో బద్నాం చేయొద్దు : సీఎం

- అవకతవకలకు ఆస్కారం ఇవ్వలేదు
- సీఎం రేవంత్ రెడ్డి సూచించారు

**టి మీడియా, జనవారి18 , ఖమ్మం బ్యూరో :** సింగరేణిలో బొగ్గు స్కామ్ అని విలేకరులు వార్తలు రాస్తున్నారని, క్యాబినెట్ మంత్రులపై వార్తలు రాసేముందు ఒకసారి తన వివరణ కూడా తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వంపై కొంతమంది అసత్య ప్రచారం చేస్తూ, టెండర్ల గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రత్యేక్షంగా, పరోక్షంగా కుంభకోణం జరిగిందని కొన్ని వార్తా పత్రికలు రాయడం పట్ల ఆక్షేపించారు. సింగరేణి బొగ్గు మాయమైందని అంటున్నారని ధ్వజమెత్తారు. ప్రజా ప్రభుత్వంలో అవకతవకలకు ఎలాంటి అవకాశం లేదని స్పష్టం చేశారు. అనవసర ప్రచారం చేస్తూ మారీచుడు, శుక్రాచార్యుడు బలపడడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ఏదులాపూర్ మున్సిపాలిటీలో నిర్వహించిన బహిరంగసభలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఏదులాపురం మున్సిపాలిటీలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.సింగరేణి కోల్ మైనింగ్ టెండర్‌ను అనుభవం ఉన్న కంపెనీకే కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి టెండర్ విషయంలో అణాపైసా అవినీతికి కూడా ఆస్కారం లేదని తేల్చి చెప్పారు. ప్రభుత్వాన్ని ఎలాగైనా బద్నాం చేయాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా ద్వారా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.మంత్రులపై తప్పుడు వార్తలు వస్తే నా మీద వచ్చినట్లే : తప్పుడు ప్రచారాల ద్వారా బీఆర్ఎస్ నేతలు బలపడేలా చేయొద్దని సీఎం రేవంత్? మీడియా యాజమాన్యాలకు సూచించారు. మీడియా వారి మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలని అన్నారు. మీరు కొట్టుకుంటే కొట్టుకోండి తప్ప మా మంత్రులను బద్నాం చేయొద్దని కోరారు. మీడియాకు వివరణ ఇచ్చేందుకు తాను ఎప్పుడైనా సిద్ధంగా ఉంటానని తెలిపారు. తమ మంత్రులపై తప్పుడు వార్తలు వస్తే తన గౌరవానికి భంగం కలిగినట్లేనని చెప్పారు. మంత్రులందరూ సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు.

## బ్రిటిషర్ల ఆలోచనతోనే బీజేపీ ముందుకు

- సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి




**టీ మీడియా, జనవరి 18,ఖమ్మం :** ఉత్తర్ ప్రదేశ్ కాన్పూర్ లో 1925 డిసెంబరు 26న ఆవిర్భవించిన సీపీఐ.. కమ్యూనిజం గుమ్మం ఖమ్మంలో శతవసంతాల వేడుకను జరుపుకుంటోంది. ఖమ్మంలోని డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో భారీ బహిరంగ 5 లక్షల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. ఈ భారీ బహిరంగ సభకు.. సీఎం రేవంత్ రెడ్డి సహా దేశ,విదేశాల నుంచి ముఖ్య అతిథులు హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శులు ప్రసంగించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బ్రిటిషర్ల ఆలోచనతోనే బీజేపీ ముందుకు సాగుతోందని ఆరోపించారు. పేదల కోసం కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి.. జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకొస్తే.. బీజేపీ ఈ పథకాన్ని రద్దు చేసిందని విమర్శించారు. రాజ్యాంగాన్ని చెరబట్టేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందన్నారు సీఎం రేవంత్. పేదల ఓట్లు తొలగించేందుకే ఎస్.ఐ.ఆర్. తీసుకొచ్చారన్నారు. శాశ్వతంగా అధికారంలో ఉండేందుకు బీజేపీ కుట్రలకు పాల్పడుతోందన్నారు. పేదల హక్కుల పోరాటాల్లో ప్రాణాలు కోల్పోతామే కానీ ఎర్ర జెండా వదలమని ప్రకటించిన కామ్రేడ్లకు వందనం రైతులు, రైతు కూలీలు, హరిజనులు, గిరిజనులు కోసం కమ్యూనిస్టులు పోరాడారు .దున్నే వాడిదే భూమి అని కమ్యూనిస్టులు పిలుపునిస్తే దానిని అమల్లోకి తెచ్చింది ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, బూర్గుల రామకృష్ణారావు ,రైతులు ధర నిర్ణయించలేనప్పుడు కనీస మద్దతు ధర కోసం కమ్యూనిస్టులు పోరాడారు .4 వేల అమర వీరుల త్యాగాలతో హైదరాబాద్ రాష్ట్రం నిజాం నుంచి విముక్తి

మిగతా 3లో..

# ఎర్రబారిన ఖమ్మం

- అరుణ పతాక రెపరెపలు
- ఆకట్టుకున్న కళారూపాలు







**టీ మీడియా, జనవరి 18,ఖమ్మం :** సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ సందర్భంగా ఖమ్మంలో కామ్రేడ్స్ కదం తొక్కారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ , వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలతో ఖమ్మం పుర వీధులు కిటకిటలాడాయి. ప్రతి ఒక్కరూ అరుణ పతాకాన్ని చేతబూని ఎర్రని వస్త్రాలు ధరించి ఖమ్మంకు తరలి రావడంతో ఖమ్మం ఎర్రబారింది. ఉదయం ఎనిమిది గంటల నుంచే సుదూర ప్రాంతాల నుంచి పార్టీ కార్యకర్తలు ఖమ్మం చేరుకున్నారు. నాగపూర్, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల నుంచి కూడా పార్టీ కార్యకర్తలు సభకు హాజరయ్యారు. ఖమ్మం నగరంలోని ప్రధాన రహదారులన్ని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల రాకతో దిగ్బంధించబడ్డాయి. ఎటు చూసినా అరుణ పతాక రెపరెపలే కనిపించాయి. ఖమ్మం నగరంలోకి చేరుకునేందుకు ట్రాఫిక్ జామ్ కావడంతో కిలో మీటర్ల కొద్ది నడిచి కార్యకర్తలు ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలికి చేరుకున్నారు. వందలాది వాహనాల్లో పార్టీ కార్యకర్తలు తరలి రావడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెద్ద సంఖ్యలో యువత తరలి రావడం విశేషం. జనసేవాదళ్ కార్యకర్తలే కాకుండా బహిరంగ సభకు వచ్చిన వారిలో యువత ఎక్కువగా ఉన్నారు. క్రమశిక్షణగా మూడు కిలో మీటర్ల మేర నడిచి బహిరంగ సభా స్థలికి చేరుకున్న యువత నాయకుల ఉపన్యాసాలకు, ప్రజానాట్యమండలి పాటలకు అలిసి పోకుండా కేరింతలు కొట్టారు. వందేమాతరం శ్రీనివాస్ అలపించిన ఎర్రజెండా ఎర్రజెండా ఎన్నియాల్లో పాటకు యువత ఊగిపోయింది. పూనకం వచ్చినట్లుగా బహిరంగ సభా స్థలి మొత్తం అరుణ పతాకాలను ఊపుతూ ఒక సరికొత్త వాతావరణాన్ని సృష్టించారు. యువత ఊపు చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఒక్కింత ఆశ్చర్య పోయారు. యువత హాజరైన తీరు చూస్తుంటే వందేళ్లు కాదు మరో వందేళ్లయినా సమ సమాజం కోసం కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం కోసం పోరాడతామన్న భావన స్ఫురించింది. వందేళ్ల ఉత్సవాలు చూడాలని వందల కిలో మీటర్ల మేర ప్రయాణించి 70 నుంచి 80ఏళ్లు పైబడిన వృద్దులు, గతంలో

మిగతా 3లో..

## ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి

- ఆస్తులు, ఆత్మను కాపాడటమేలక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**టి మీడియా, జనవారి18 ,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు, ఆత్మను కాపాడటమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి తాను రాలేదని అన్నారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలు రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు.

**నేరగాళ్ల నుంచి కాపాడతా :** రాష్ట్ర ఆస్తులు, వనరులను సంరక్షించి, పేదలకు సమానంగా పంచడమే తమ లక్ష్యమని భట్టి విక్రమార్క వెల్లడించారు. సింగరేణి సంస్థ, నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లను పిలిచిందని అన్నారు. దీనిపై కట్టు కథ, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్యపెట్టేలా కథనం రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించామని, తాను వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సన్నిహితుడిని కావడంతో ఆయనపై ఉన్న కోపం తన మీద చూపిస్తున్నారని అన్నారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతానని ప్రకటించారు.

**ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా :** ఒకరి వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదని, నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టు కథలు రాశారని డిప్యూటీ సీఎం దుయ్యబట్టారు. దీనికి భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదని, సింగరేణి ప్రజల ఆస్తి అని, బొగ్గు గనులు ప్రజల ఆత్మ గౌరవమని, పదవుల కోసం కాదని, ప్రజాసేవ కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థేనని, మంత్రి కాదని గుర్తు చేశారు. క్లిష్ట ప్రాంతాల్లో గనులున్నందున ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి అని, ఇలాంటి నిబంధనలు కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఉన్నాయని తెలిపారు.మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజా ప్రతినిధులను లాగొద్దని, వ్యక్తిగత వ్యవహారాల జోలికి వెళ్లడం తగదని సూచించారు.

## మహాజాతర కోసం జరిగిన ఏర్పాట్లను ముఖ్యమంత్రి సమీక్ష



**టీ మీడియా,జనవరి 18, మేడారం:** అతిపెద్ద ఆదివాసీ పండుగ మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతర కోసం జరిగిన ఏర్పాట్లను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రివర్గ సహచరులతో కలిసి బస్సులో జంపన్న వాగు సర్కిల్ వరకు ప్రయాణించి, జాతరకు వచ్చే లక్షలాది భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. జాతరకు సంబంధించి పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో సీసీ కెమెరాల అనుసంధానం, డ్రోన్ కెమెరాల వినియోగాన్ని ముఖ్యమంత్రి గారు పర్యవేక్షించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో వాటి పనితీరును పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి గారికి వివరించారు. దాదాపు వెయ్యేళ్ల వీరగాథ, జాతి వారసత్వ సంపదకు సంబంధించిన చరిత్రకు అద్దం పట్టేలా రాతి ప్రాకారాలు, శిలాతోరణాలతో రాష్ట్ర ప్రభుత్వం మేడారం వనదేవతల గద్దెల ప్రాంగణ పునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించారు. మూలవాసులైన కోయ తెగల ఆచార వ్యవహారాలను కట్టుదిట్టంగా ప్రతిబింబించేలా తీర్చిదిద్దిన ప్రాంగణాన్ని ఆసాంతం పరిశీలించారు. దాదాపు 250 కోట్ల రూపాయల వ్యయంతో గత కొంతకాలంగా శరవేగంగా సాగిన పనులను ముఖ్యమంత్రి ఒక్కొక్కటిగా పరిశీలించారు.

# దావోస్ పర్యటన రద్దు చేసుకున్న డీకే శివకుమార్

- **దిల్లీకి పయనం- మళ్లీ తెరపైకి సీఎం మార్పు**

**టీ మీడియా,జనవరి 18, ఢిల్లీ బ్యూరో:**
కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరంలో పాల్గొనాల్సిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తన పర్యటనను అకస్మికంగా రద్దు చేసుకుని దిల్లీకి పయనమయ్యారు. అయితే ఉన్నట్లుండి డీకే దిల్లీ వెళ్లడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది. దీంతో కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు సంబంధించిన ఊహాగానాలు మళ్లీ తెరపైకి వచ్చాయి.అయితే, దిల్లీలోని కర్ణాటక భవన్?లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన డీకే శివకుమార్ వీటిని? తోసిపుచ్చారు. నాయకత్వ మార్పుపై తాను చర్చించుకోవాలని అనుకోవడంలేదని, అందుకు సంబంధించిన విషయాలు వెల్లడించలేనని చెప్పారు. ఏదైనా శుభవార్త తెలిసినప్పటికీ దాని గురించి మాట్లాడటం తనకు ఇష్టంలేదని చెప్పుకొచ్చారు. అయితే, తాము ప్రజల కోసం పనిచేసే వ్యక్తులమని, ఎప్పటికీ వారి మంచినే కోరుకుంటామని తెలిపారు. మీడియానే హైకమాండ్?గా మారిపోయిందని ఎద్దేవా చేశారు.

**డీకే- రాహుల్ భేటీ**
ఇదిలా ఉండగా, జనవరి 16న కాంగ్రెస్? అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్?సభ ప్రతిపక్షనేత రాహుల్? గాంధీతో డీకే శివకుమార్? భేటీ అయ్యారు. అనంతరం డీకే మీడియాతో మాట్లాడారు. సీఎం మార్పు గురించి రాహుల్ గాంధీతో చర్చించేందుకే వచ్చారా? అంటూ మీడియా ప్రశ్నించగా, ఏఐసీసీతో జరిగిన సమావేశం గురించి తాను బహిర్గతంగా వెల్లడించలేనని, అది బహిరంగంగా చర్చించాల్సిన విషయం కాదని పేర్కొన్నారు. ఇది తనకు, పార్టీ హైకమాండ్?కు, ముఖ్యమంత్రికి సంబంధించిన వ్యవహారమని అన్నారు. తన పార్టీ పెద్దలను కలిసేందుకే దిల్లీకి వచ్చానని తెలిపారు. ఇటీవల రాహుల్ గాంధీ కర్ణాటకలోని మైసూరులో పర్యటించారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. దీంతో సీఎం పీఠం గురించి ఇరువురి మధ్య చర్చ జరిగిందన్న ఊహాగానాలు మరింత బలంగా వినిపించాయి. దీనిపై డీకే వివరణ ఇచ్చారు. తాను కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడిని, రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్షనేత అని ప్రొటోకాల్‌లో భాగంగా తాము కలిశామన్నారు. ఎప్పటిలాగే సమర్థంగా పనిచేయాలని రాహుల్ గాంధీ సూచించారని పేర్కొన్నారు. రాజకీయాలు, అధికార పంపిణీ, మంత్రివర్గ విస్తరణ గురించి కాకుండా 'వీబీ జీ రామ్ జీ' పథకంపైనే ప్రస్తావించినట్లు డీకే చెప్పారు. సీఎం మార్పు గురించి ఎలాంటి చర్చ జరగలేదని డీకే పేర్కొన్నారు. అదేవిధంగా ఎక్స్?లో ఆయన ఒక పోస్ట్? చేశారు. 'ప్రయత్నాలు విఫలమైనా, ప్రార్థనలు ఎన్నటికీ విఫలం కావు' అంటూ డీకే ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. విజయానికి తొలి అడుగే ప్రయత్నమని పోస్ట్ చేశారు. దీంతో సీఎం మార్పుపైనే ఆయన పరోక్షంగా మాట్లాడారంటూ ఊహాగానాలు మొదలయ్యాయి.



**ఐదేళ్లూ నేనే సీఎంగా ఉంటా**
గతేడాది, నవంబర్? 20తో కర్ణాటకలోని కాంగ్రెస్? ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం పూర్తి చేసుకుంది. దీంతో ముఖ్యమంత్రి పదవీపై గత కొద్దిరోజులుగా టాక్? నడుస్తోంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్?లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఈ ఊహాగానాలను సిద్ధరామయ్య ఖండించారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు స్పష్టం చేశారు. అదే సమయంలో ముఖ్యమంత్రి పదవి చేపట్టాలనే ఆశ తనకు ఉందనే అర్థం వచ్చేలా డీకే వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# టోల్ గేట్లలో నగదు చెల్లింపులకు నిషేధం

**టీ మీడియా, జనవరి 18,ఢిల్లీ బ్యూరో:**
దేశవ్యాప్తంగా టోల్ విధానంలో కీలక మార్పులు తీసుకురానున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే ఏప్రిల్ 1 నుంచి జాతీయ రహదారులపై ఉన్న టోల్ గేట్లలో నగదు చెల్లింపులను పూర్తిగా బంద్ చేయాలని నిర్ణయించింది. ఇకపై టోల్ చెల్లింపులు పూర్తిగా డిజిటల్ విధానంలోనే జరగనున్నాయి.టోల్ గేట్ల వద్ద వాహనదారులు ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తుండటంతో పాటు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో, ఈ సమస్యలకు పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. డిజిటల్ చెల్లింపుల ద్వారా టోల్ వసూలు చేయడం వల్ల వాహనాల రాకపోకలు వేగవంతం అవుతాయని, ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని అధికారులు పేర్కొన్నారు.కొత్త నిబంధనల ప్రకారం, వాహనదారులు టోల్ చెల్లింపుల కోసం తప్పనిసరిగా ఫాస్టాగ్ (ఫాస్ఠాగ్) లేదా ఫోన్ పే వంటి డిజిటల్ పేమెంట్ యాప్‌లను వినియోగించాల్సి ఉంటుంది. నగదు చెల్లింపులకు ఎలాంటి అవకాశం ఉండదని స్పష్టం చేశారు.ఇప్పటికే ఫాస్టాగ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా అమల్లో ఉన్నప్పటికీ, కొన్ని టోల్ గేట్లలో నగదు చెల్లింపులు కొనసాగుతున్నాయి. అయితే ఏప్రిల్ 1 నుంచి ఈ వెసులుబాటును పూర్తిగా తొలగించనున్నారు. ఫాస్టాగ్ లేని వాహనదారులకు జరిమానాలు విధించే అవకాశముందని కూడా కేంద్రం హెచ్చరించింది.డిజిటల్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పారదర్శకత పెరగడంతో పాటు, టోల్ వసూళ్లలో అవకతవకలకు అడ్డుకట్ట పడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. వాహనదారులు ముందుగానే తమ ఫాస్టాగ్ ఖాతాలను రీచార్జ్ చేసుకుని, డిజిటల్ చెల్లింపులకు సిద్ధంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# 25న తిరుమలలో రథ సప్తమి వేడుకలు

- **ఆర్జిత సేవలు రద్దు**

**టీ మీడియా,జనవరి 18, తిరుమల :**
సూర్య జయంతి సందర్భంగా జనవరి 25వ తేదీన తిరుమఅబశ్రీశ్రీలలో రథసప్తమి వేడుకలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా మలయప్ప స్వామివారు ఏడు వాహనాలపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారని టీటీడీ అధికారులు తెలిపారు. రథఅబశ్రీశ్రీసప్తమి పఅబశ్రీశ్రీర్వదినాన్ని పురఅబశ్రీశ్రీస్కరించుకొని భారీ సంఖ్యలో తిరుమఅబశ్రీశ్రీలఅబశ్రీశ్రీకు వచ్చే భక్తుల కోసం టీటీడీ విస్తృతమైన ఏర్పాట్లు చేస్తోందని వివరించారు.



**వాహనసేవల వివరాలు**
స్వామివారు తెల్లవారుజామునఅబశ్రీశ్రీ 5.30 నుంచి 8 గంటల వరకు సూర్యప్రభ వాహనంపై, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనంపై దర్శనమిస్తారని పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి మఅబశ్రీశ్రీధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం ఉంటుందని వివరించారు.
సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనంపై దర్శనం ఇస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను రద్దు చేసి సుప్రభాతం, తోమాల, అర్చన ఏకాంతంలో నిర్వహిస్తామని వెల్లడించారు.

# కోటిలింగాల పర్యాటక కేంద్రంగా చెయ్యాలి

- **పత్తిపాక వెంకటేష్**

**టీమీడియా,జనవరి18,వెల్గటూర్:**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని చారిత్రాత్మకపుణ్యక్షేత్రం కోటిలింగాలను, పుదుచ్చేరిలోని యానంతరహాలో అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని మాజీ ఏఎంసీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పత్తిపాక వెంకటేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవలమిత్ర బృందంతో కలిసియానంలోని గోదావరితీరప్రాంతాన్ని సందర్శించిన ఆయన, అక్కడ జరుగుతున్న పర్యాటక అభివృద్ధినిప ̆రిశీలించారు. ఈ సందర్భంగా కోటిలింగాల అభివృద్ధిపై ఆయన పలు కీలకసూచనలు చేశారు. యానం తరహాలోనే కోటిలింగాల వద్దగోదావరి తీరంవెంట అందమైనరివర్ఫ్రంట ్ణనడకదారి, గార్డెన్లు, ఆకర్షణీయమైన లైటింగ్ ఏర్పాటు చేయాలి.



పర్యాటకులను ఆకర్షించేందుకు నదిలో స్పీడ్ బోట్లు, క్రూయిజ్ ప్రయాణాలనుపునరుద్ధరించాలి. సాహస ప్రియుల కోసం నది మధ్యలోతీగలవంతెననిర్మించాలి.శ ాతవాహనుల తొలి రాజధానిగా ఉన్న కోటిలింగాల విశిష్టతను చాటిచెప్పేలా అధునాతన మ్యూజియం, పర్యాటకుల బస కోసం హరితహోటల్, కాటేజీలను అందుబాటులోకి తీసుకురావాలి. ప్రధాన ముఖద్వారం నుండి రోడ్డువిస్తరణచేపట్టి, డివైడర్లు,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి. గతప్రభుత్వహయాంలో కొన్నిఅభివృద్ధి పనులుమొదలైనప్పటికీ, ప్రస్తుతపాలనలో అవిమందగించాయని వెంకటేష్ ఆరోపించారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఇప్పటివరకు ఈ ప్రాంతాన్ని సందర్శించకపోవడం విచారకరమన్నారు. పుష్కరాలు సమీపిస్తున్న తరుణంలో,స్థానికఎమ్మెల్యే, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి నిధులుకేటాయించాలని కోరారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు బిఆర్ఎస్ పార్టీ మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీరియాజ్, రామిల్లసునీల్, వన్నెల దామోదర్, బత్తిని భరత్,చొప్పదండి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాంకీ ప్లాంట్ పర్యటన

- **రైతులను ఆదుకోవాలని వినతి పత్రం**

**టీ మీడియా, జనవరి 18,మేడ్చల్:**
దుండిగల్ సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో జీ కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి రాంకీ ప్లాంట్ పర్యటన వచ్చిన సందర్భంగా కలిసిని దుండిగల్ సర్కిల్ బీజేపీ నాయకులు దుండిగల్ సర్కిల్ పరిది గ్రామాలు బౌరంపేట్, దుండిగల్, నాగులూరు, డి పోచంపల్లి, బహదూర్ పల్లి, మల్లంపేట్ గ్రామాలలోని కంజర్వేషన్ జోన్ ఎత్తి వేయడం లో ప్రత్యేక చొరవ తీసుకొని రైతులను ఆదుకోవాలని వినతి పత్రంఈ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ నాయకులు గోనె మల్లారెడ్డి,ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్,దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, డి సీతారాంరెడ్డి,తురాయి భాను గౌడ్,నర్సింగ్ రావ్,ఆర్ నర్సింహా చారి,ఏ శ్రీనివాస్ యాదవ్,ఎం అతీష్ బాబు,ఎం వెంకటేష్ నాయక్, శివనాయక్, విజయ్ నాయక్, రోహిత్ నాయక్, శ్రీను నాయక్, శంకర్ నాయక్, క్యాసారం రాజు, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారుల ఘన సన్మానం

**టీ మీడియా, జనవరి 18,మేడ్చల్:**
క్రీడలను ప్రోత్సహించే వారిని గౌరవించడం ప్రతి క్రీడాకారుడి బాధ్యత అని వాలీబాల్ క్రీడాకారులు అన్నారు.సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని సీజీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని వాలీబాల్ ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ టు ఆల్ వాలీబాల్ పోటీలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఘనంగా సన్మానం చేస్తారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.కృష్ణ, పీఈటీ, కబడ్డీ కోచ్ అమ్మగారి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్న గోవర్ధన్ రెడ్డి గారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

# పోలీసుల కోసం 45 వేల ఇండ్ల నిర్మాణం

- **మహారాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం**

**టీమీడియా,జనవరి18,ముంబై :**
మహారాష్ట్ర ప్రభుత్వం ముంబై పోలీసుల సంక్షేమం కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ముంబై పోలీసుల కోసం ఇండ్లను భారీ స్థాయిలో నిర్మాణం, అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఏకంగా ముంబై పోలీసుల కోసం 45,000 ఇండ్ల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం రూ.20,000 కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది.దీనిలో భాగంగా ఇప్పటికే ఉన్న పోలీసు కాలనీల అభివృద్ధితోపాటు, కొత్త ఇండ్ల నిర్మాణాన్ని భారీగా చేపడతారు. మొత్తం 45 వేల ప్రభుత్వ క్వార్టర్లను ప్రభుత్వం నిర్మిస్తుంది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ఆమోదం లభించింది. ఇందుకోసం ప్రభుత్వం 30 శాతం నిధులు కేటాయిస్తుంది. మిగతా 70 శాతం వివిధ సంస్థల నుంచి రుణం తీసుకుంటారు. దీనికి ప్రభుత్వం షఓ్యరిటీ ఇస్తుంది. మహారాష్ట్ర స్టేట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎంఎస్ఐడీసీ) ఈ ప్రాజెక్టు చేపడుతుంది. ఈ ప్రాజెక్టు సాంకేతికతను పరిశీలించడానికి రూ.100 కోట్లు కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.ముంబైలో పెరుగుతున్న జనాభా, ఇతర అవసరాల నేపథ్యంలో కొత్త తరహా, ఆధునిక ఇండ్ల నిర్మాణం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా పోలీసులకు క్వార్టర్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. మొత్తం ఐదు కోట్ల చదరపు అడుగుల స్థలంలో ఈ ప్రాజెక్టును చేపడతారు. ముంబైలో 51,308 మంది పోలీసులున్నారు. అయితే, వీరిలో 22,904 సర్వీస్ హౌజులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో 3,777 క్వార్టర్లు నివాసానికి పనికిరావని తేల్చారు.



# ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు

**టీ మీడియా, జనవరి 18,మేడ్చల్:**
మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 276 ప్రగతినగర్ డివిజన్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ యువ నాయకులు నర్సారెడ్డితేజ రెడ్డి ఈ సందర్భంగా నర్సారెడ్డి తేజ రెడ్డి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలంగాణలో నిజాం కాలం నుంచి ఉన్న పటేల్-పట్వారీ (కరణం-మునసూబు) వ్యవస్థను రద్దు చేసి గ్రామీణ స్థాయిలో భూమి రికార్డుల నిర్వహణ , రెవెన్యూ వ్యవహారాలను ఆధునీకరించడంలో కీలక పాత్ర పోషించారని రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలు అమలు చేసిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయ వర్మ, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ చిరంజీవి, భాస్కరాచారి, సురేందర్, హరీష్, శివ ప్రసాద్, ప్రతాప్ , నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నా రు.



# ఎన్టీఆర్ 30వ వర్ధంతి

**టీ మీడియా,జనవరి 18,ఎండపల్లి:**
తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో ఘనని వాళుల ర్పించారు.తిరుమల బట్టల షాపు వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఎండపల్లిమండలఅధ్యక్షుడు రాయచ్చు సదాశివ గుప్త మాట్లాడుతూ.. కేవలం 9 నెలల కాలంలోనే పార్టీని స్థాపించి అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని ఆయన కొనియాడారు. వర్ధంతి సందర్భంగా పలుసేవాకార్యక్రమాలు చేపట్టారు. ప్రయాణికులు సౌకర్యార్థం కూర్చోవడానికి బల్లలు ఏర్పాటు చేయడంతో పాటు, ఆరోగ్యానికి మేలు చేసే పెరుగు, పండ్లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల రమేష్ గుప్త, మడపసత్యనారాయణతో పాటుఎన్టీఆర్ అభిమానులుశివ, శ్రీనివాస్, లక్ష్మణ్, రవికిరణ్, చంద్రయ్య, దాసు, సతీష్, శ్రీనివాస్, తనుగుల జగతి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఎక్స్‌ప్రెస్‌వేపై వాహనాలు ఢీ..

- **ఇద్దరు సజీవ దహనం**

**టీ మీడియా,జనవరి 18,చండీగఢ్:**
మంచు కారణంగా ఎక్స్‌ప్రెస్ వేపై పలు వాహనాలు ఢీకొన్నాయి. మంటలు చెలరేగడంతో ఒక వాహనంలోని ఇద్దరు వ్యక్తులు సజీవ దహనమయ్యారు. ఈ సంఘటన నేపథ్యంలో ఆ జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. హర్యానాలోని నుహ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో పొగమంచు కారణంగా కుండ్లి-మనేసర్-పల్వాల్ (కేఎంపీ) ఎక్స్‌ప్రెస్‌వేపై పలు వాహనాలు ఢీకొన్నాయి.కాగా, ఒక భారీ వాహనం ఆకస్మికంగా బ్రేకలు వేయడంతో ఈ ప్రమాదం జరిగింది. దాని వెనుక ఉన్న వాహనాలు వరుసగా ఢీకొన్నాయి. కంకర లోడ్ ఉన్న డంపర్, అమెజాన్ వస్తువులను రవాణా చేస్తున్న కంటైనర్‌లో మంటలు వ్యాపించాయి. డంపర్‌లో ఉన్న రాజస్థాన్‌కు చెందిన డ్రైవర్, హెల్పర్ మంటల్లో కాలి సజీవ దహనమయ్యారు. గాయపడిన మరి కొందరిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మరోవైపు గురుగ్రామ్ నుంచి లక్నో వెళ్తున్న అమెజాన్ కంటైనర్‌లో బట్టలు, షఉస్, మొబైల్ ఫోన్లు వంటి వస్తువులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. మంటల కారణంగా సరుకు పూర్తిగా దగ్ధమైందని చెప్పారు. సుమారు రూ.1.25 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. రోడ్డుపై చెల్లాచెదురుగా పడిన కొన్ని పార్సిల్‌ను కొందరు వ్యక్తులు ఎత్తుకెళ్లగా మిగతా వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మూడు గంటలు శ్రమించి మంటలను ఆర్పివేశారు. ఆ తర్వాత క్రేన్ సహాయంతో దగ్ధమైన వాహనాలను రోడ్డు పక్కకు తొలగించారు. ఈ ప్రమాదం వల్ల సుమారు ఆరు కిలోమీటర్ల వరకు వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు నాలుగు గంటలకుపైగా శ్రమించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.అయితే ఒక డంపర్, అమెజాన్ పార్సిల్ కంటైనర్, మూడు ట్రైలర్స్ ఈ ప్రమాదంలో ధ్వంసమైనట్లు పోలీస్ అధికారి తెలిపారు. సజీవ దహనమైన డంపర్ డ్రైవర్, హెల్పర్ మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం తరలించినట్లు చెప్పారు. చలికాలంలో వాహన డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# హైదరాబాద్‌కు తిరుగు పయనం

**టోల్ ప్లాజా వద్ద సాధారణ పరిస్థితి**

**టీ మీడియా,జనవరి 18, హైదరాబాద్ :**
సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి ఏపీలోని సొంతూళ్లకు వెళ్లిన వారు తిరుగు పయనం అవుతున్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. చిట్యాల, పెద్దకాపర్తి, చౌటుప్పల్ వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. అద్దంకి-నార్కట్‌పల్లి జాతీయరహదారి, పొందుగుల, దామరచర్ల, మిర్యాలగూడ వద్ద ట్రాఫిక్? జామ్?తో వాహనాలు మెల్లగా కదులుతున్నాయి. దీంతో పోలీసులు రహదారిపై వాహనాల రద్దీని క్రమబద్ధీకరిస్తున్నారు.హైదరాబాద్? - విజయవాడ జాతీయ రహదారిపై చిట్యాల, పెద్ద కాపర్తి వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో కొర్లపహడ్, పంతంగి టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. దీంతో అప్రమత్తమైన పోలీసులు హైవే పై ట్రాఫిక్?ను క్లియర్? చేస్తున్నారు.



**టోల్ ప్లాజా వద్ద సాధారణ రద్దీ**
ఆంధ్రప్రదేశ్?లోని గుంటూరు నుంచి హైదరాబాద్?కు ప్రయాణించే వాహనాలను గుంటూరు, మిర్యాలగూడ, హాలియా, చింతపల్లి, మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లించారు. మాచర్ల, నాగార్జునసాగర్, పెద్దవూర, చింతపల్లి, మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లిస్తున్నారు. నల్గొండ, మాగ్రిగూడ బైపాస్, మునుగోడు, నారాయణపూర్, చౌటుప్పల్ మీదుగా హైదరాబాద్ మళ్లింపు చేపట్టారు. విజయవాడ నుంచి వచ్చే భారి వాహనాలను కోదాడ, హుజూర్నగర్, మిర్యాలగూడ, హాలియా, చింతపల్లి, మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లించారు. ప్రస్తుతం పంతంగి టోల్ ప్లాజా వద్ద సాధారణ రద్దీ మాత్రమే ఉంది.

**రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి**
దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందగా భర్త, కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. నల్గండ జిల్లాలోని మల్కాపురం వద్ద విజయవాడ - హైదరాబాద్? జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్?లోని గుర్రంగూడకు చెందిన దంపతులు పి.దుర్గ (25), ఆమె భర్త, కుమారుడు స్కూటీపై చెరువుగట్టులోని శ్రీపార్వతి జడల రామలింగేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. ఆదివారం ఉదయం తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం వెనుకనుంచి స్కూటీని ఢీ కొట్టింది. దీంతో వారు కింద పడ్డారు. వాహనంపై ఉన్న దుర్గ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. గాయాలపాలైన ఆమె భర్త, కుమారుడిని ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చరిత్ర లేని వారు దేశభక్తులా

- ప్రజల కోసం మరో వందేళ్లు పోరాటానికి సిద్ధం
- సిపిఐ శతాబ్ది ఉత్సవ సభలో డి.రాజా

**టీ మీడియా, జనవరి 18,ఖమ్మం :**
చరిత్ర లేని వారు దేశభక్తులుగా చెప్పుకునేందుకు తాపత్రయ పడుతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా ఆరోపించారు. వందేళ్లుగా ప్రజల పక్షాన పోరాడుతున్నామని భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అత్యంత కీలక ఘట్టమని ఈ దేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభ సందర్భంగా ఖమ్మం ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పార్టీ కార్యకర్తలతో బహిరంగ సభా స్థలి కిటకిటలాడింది. తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజా మాట్లాడుతూ వందేళ్ల త్యాగాలతోనే గడిచిపోయిందని అనేక మంది తమ త్యాగాలతో ఈ నేలను పునితం చేశారన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భావించిందని అంతకు ముందు 1985లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులకు మాత్రమే ఒక రాజకీయ చరిత్ర ఉందని వందేళ్ల చరిత్ర అని చెప్పుకుంటున్న ఆర్ఎస్ఎస్కు అసలు చరిత్ర లేదన్నారు. దేశ స్వాతంత్ర్యంలోనూ ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమిటని రాజా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కంటే ముందే సిపిఐ సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. దేశ చరిత్రలో అత్యంత కీలక ఘట్టమని రాజా అభివర్ణించారు. స్వాతంత్ర్య అనంతరం అనేక పరిణామాలలో కమ్యూనిస్టు పార్టీ అత్యంత కీలక భూమిక పోషించిందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంతగా వ్యవహరించాలని ప్రయత్నిస్తున్నాడని మరో




హిట్లర్ కావాలనుకుంటున్నాడని ట్రంప్కు ఎర్ర జెండాలు ఎదుర్కొంటాయని రాజా స్పష్టం చేశారు. సామ్రాజ్యవాద ధోరణితో ట్రంప్ వ్యవహరిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మెక్సికో, కోలంబియా, క్యూబా వంటి దేశాలకు బెదిరింపులు చేయడం అనుచితమన్నారు. రష్యా, ఉక్రేన్ యుద్ధాన్ని సాకుగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆధిపత్య ధోరణిని ప్రదర్శిస్తున్న ట్రంప్ను ప్రశ్నించే శక్తి భారత ప్రధాని మోడీకి లేదన్నారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తుందని దీనిని నిలిపివేయాలంటూ అమెరికా ఒత్తిడి తీసుకు రావడం శోచనీయమన్నారు. పాలస్తీనా అంశాన్ని ప్రస్థావిస్తూ పాలస్తీనా స్వతంత్ర దేశంగా ఉండే హక్కు ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి మద్దతు ఉన్న ద్విరాష్ట్ర పరిష్కారానికి సిపిఐ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశంలో మతోన్మాద శక్తులు విజృంభిస్తున్నాయని సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందని ఇది దేశ భవిష్యత్తుకు మరింత ప్రమాదకరమన్నారు. ఫాసిస్టుశక్తులనుఎదుర్కొనేందుకు అన్ని లౌకిక శక్తులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బలమైన ఉద్యమ నిర్మాణాల ద్వారా మతోన్మాద శక్తులను అడ్డుకుంటామని రాజా ధీమా వ్యక్తం చేశారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రతిభింభిస్తూ జరిగిన భారీ బహిరంగ సభ నూతన ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు.

# కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశా

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**టీ మీడియా,జనవరి 18, సంగారెడ్డి :**
జిల్లా పటాంచెరు రాజకీయాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్లో చేరిన పటాంచెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తన నిర్ణయంపై బహిరంగంగానే పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం తాను చేసిన ఒక "తప్పటడుగు" అని ఆయన వ్యాఖ్యానించడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలోకి మారడం వల్ల తన నియోజకవర్గానికి లేదా నియోజకవర్గ ప్రజలకు కనీసం "వెంట్రుక వాసి" కూడా ప్రయోజనం కలగలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వం నుంచి ఆశించిన సహకారం అందడం లేదనే అర్థం వచ్చేలా ఆయన మాట్లాడారు. అప్పటి రాజకీయ పరిస్థితుల వల్ల ఒత్తిడికి లోనై కాంగ్రెస్లో



చేరానే తప్ప, దాని వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని ఆయన స్పష్టం చేశారు.తాను మూడు సార్లు బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన విషయాన్ని మహిపాల్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయన తన అనుచరులకు, కార్యకర్తలకు కీలక దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఉన్న 104 మంది కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాలు, వ్యాపార వర్గాలతో సత్సంబంధాలు కలిగి ఉండి పార్టీని బలోపేతం చేయాలని ఆయన కోరారు. కుల సంఘాల వారీగా, వర్గాల వారీగా విభాగాలు ఏర్పాటు చేసుకుని మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాధాన్యత దక్కడం లేదని భావిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వ్యాఖ్యలు, ఆయన త్వరలోనే మళ్లీ బీఆర్ఎస్ గూటికి చేరుతారనే సంకేతాలను ఇస్తున్నాయి. ఈ పరిణామం పటాంచెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా భావించవచ్చు.

# బ్రిటిషర్ల ఆలోచనతోనే బీజేపీ ముందుకు

(మొదటిపజీ తరువాయి..)

అయింది పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, నల్లమల గిరిప్రసాద్, శేషగిరి రావు వంటి వారెందరో నాడు పోరాడారు. కాంగ్రెస్, కమ్యూనిస్ట్ తేడా లేకుండా మోదీకి వ్యతిరేకంగా దండు కట్టాలి . కమ్యూనిస్టులు పేదల కోసం కొట్లాడతారు .నేటి ఈ ప్రభుత్వంలో మీ శ్రమ ఉంది .నరేంద్ర మోదీ, అమిత్ షా కలిసి వచ్చినా బీజేపీ ఒక్క సీటు లేదు .తులసీ వనంలో గంజాయి మొక్కకు చోటు లేదౌ ఖమ్మం జిల్లాలో బీజేపీకి చోటు లేదు .ఖమ్మం జిల్లాలో బీజేపీకి సర్పంచులు కూడా లేరు .21న జరిగే సీపీఐ శతాబ్ది ముగింపు వేడుకలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొంటారు.

# ఎర్రబారిన ఖమ్మం

(మొదటిపేజీ తరువాయి...)

కమ్యూనిస్టు పార్టీలో పనిచేసినా ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల నాయకత్వం సభకు హాజరయ్యారు.

**మూడు ప్రదర్శనలు-వేల మంది జనం**

బహిరంగ సభ సందర్భంగా ఖమ్మంలో మూడు ప్రదర్శనలు నిర్వహించారు. మొదటి ప్రదర్శన పెవిలియన్ మైదానం నుంచి ప్రారంభమైంది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జనసేవాదళ్ కార్యకర్తలు ఖమ్మం పుర వీధుల్లో కదం తొక్కారు. వరుసుకు నలుగురు చొప్పున నిలబడిన ప్రదర్శన రెండు కిలో మీటర్ల మేర ఉండడంతో ప్రదర్శనను పెద్ద సంఖ్యలో నగర పౌరులు తిలకించారు. ముఖ్యంగా యువ మహిళల కవాతు ఆకట్టుకుంది. చిన్నారులు కదం తొక్కుతూ లెఫ్ట్ రైట్ అంటూ నడుస్తూ ఉత్తేజాన్ని ఇచ్చారు. పదేళ్ల లోపు బాలలు సైతం ప్రదర్శనలో పాల్గొని భవిష్యత్తు తరం మాదేనంటూ మరో వందేళ్లయినా కమ్యూనిస్టు పార్టీకి డోకా లేదని తమ కవాతుతో నిరూపించారు. జనసేవాదళ్ కార్యకర్తల కవాతుకు సిపిఐ అగ్ర నేతలు పల్లా వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావు, గుజ్జుల ఈశ్వరయ్య, చాడ వెంకటరెడ్డి, నెల్లికంటి సత్యం, బాగం హేమంతరావు తదితరులు నేతృత్వం వహించారు. జనసేవాదళ్ కార్యకర్తల తర్వాత సింగరేణి కార్మికులు, యువ మహిళలు, పర్న పద్మ నేతృత్వంలో నాగళ్లు చేతబూనిన రైతులు కోయ, లంబాడ, జానపద నృత్య కళాకారులు, వందలాది మంది డప్పు కళాకారులు ప్రదర్శనలో పాల్గొన్నారు. బతుకమ్మలతో మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆ తర్వాత న్యాయవాదులు, వైద్యులు, యువజన, విద్యార్థి సమాఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఇటీవల కాలంలో ఏ రాజకీయ పార్టీ నిర్వహించని రీతిలో ప్రదర్శన సాగింది. ఖమ్మం నయాబజర్ కళాశాల నుండి మరో ప్రదర్శన ప్రారంభమైంది. నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమైన ప్రదర్శన మయూరిసెంటర్, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డుమీదుగా సభా స్థలికి చేరుకుంది. ఈ ప్రదర్శనకు రాష్ట్ర సహాయ కార్యదర్శి తకెళ్లపల్లి శ్రీనివాసరావు, బోస్, కె. శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులు నేతృత్వం వహించారు. మూడవ ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైంది. శ్రీశ్రీ విగ్రహం నుంచి రోటరీ నగర్, మమత రోడ్డు, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా సభా స్థలికి చేరుకుంది. జాతీయ సమితి సభ్యులు ఎస్కె సాబీర్పాషా, సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు నేతృత్వం వహించారు.

# ఎన్టీఆర్ సేవలు తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తుంది

- ఎన్టీఆర్ ఘాట్ వద్ద బాలకృష్ణ, పలువురు ప్రముఖులు

**టీమీడియా,జనవరి18,హైదరాబాద్ :**
టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని కుమారుడు, హిందూపూర్ శాసనసభ్యులు, సినీ హీరో నందమూరి బాలకృష్ణ నివాళులు అర్పించారు. హైదరాబాద్?లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద స్వర్గీయ ఎన్టీఆర్? చిత్రపటం వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జోహార్ ఎన్టీఆర్? అంటూ నినాదాలు చేశారు. బాలకృష్ణతో పాటు నందమూరి రామకృష్ణ, హరికృష్ణ కుమార్తె సుహాసిని ఉన్నారు. ఈ సందర్భంగా మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష ఉండాలని, అవి నాన్న ఎన్టీఆర్?లో ఉన్నాయని బాలకృష్ణ కొనియాడారు. ఆ రోజుల్లో తెలుగుదేశం పార్టీని స్థాపించి సంచలనం సృష్టించారని, సూర్య చంద్రులు ఉన్నన్నాళ్లు ఆయన బతికే ఉంటారన్నారు. ఎన్టీఆర్ సినీ, రాజకీయ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్న బాలకృష్ణ, ఎన్టీఆర్ అందించిన సేవలు తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తుందని తెలిపారు. మరణం లేని చిరస్మరణీయులు ఎన్టీఆర్ అని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పని చేస్తామని స్పష్టం చేశారు.

**నారాలోకేశ్, కల్యాణ్‌రామ్ నివాళులు**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్? 30వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్? మంత్రి నారా లోకేశ్?, ఎంపీ పురందేశ్వరి నివాళులర్పించారు. హైదరాబాద్?లోని ఎన్టీఆర్? ఘాట్? వద్దకు చేరుకుని ఆయన సమాధిపై పూలమాలలు ఉంచి అంజలి ఘటించారు. లోకేశ్?తో పాటు పెద్ద ఎత్తున టీడీపీ నేతలు, అభిమానులు ఈ ప్రాంతానికి తరలివచ్చారు. ఎన్టీఆర్ ఘాట్? వద్దకు సినీనటుడు కల్యాణ్?రామ్? చేరుకుని నివాళులర్పించారు. ఎన్టీఆర్? ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘాట్?ను పూలతో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవిత విశేషాలతో చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

**సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లు బతికే ఉంటారు**

మహనుబావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష ఉండాలని సినీ



నటుడు బాలకృష్ణ అన్నారు. ఆ గుణాలన్నీ ఎన్టీఆర్?లో ఉన్నాయని వ్యాఖ్యానించారు. అప్పట్లో ఎన్టీఆర్ తెలుగుదేశం స్థాపించి సంచలనం సృష్టించారని ప్రస్థావించారు. సూర్య చంద్రులు ఉన్నన్నాళ్లు ఎన్టీఆర్ బతికే ఉంటారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సినీ, రాజకీయ ప్రస్థానాన్ని తనయుడు బాలకృష్ణ గుర్తు చేశారు. ప్రజల వద్దకు పాలనను తీసుకు వచ్చిన మహానేత అని కొనియాడారు. తెలుగు గంగా గాలేరు నగరి లాంటి నీటి ప్రాజెక్టులు తెచ్చారని వివరించారు.

**మరణం లేని చిరస్మరణీయులు**

తమిళలుగా మనల్ని పిలిస్తే తెలుగు వారికి గుర్తింపు తీసుకొచ్చారని వెల్లడించారు. ఎన్టీఆర్ అందించిన సేవలనే తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తోందని చెప్పారు. మరణం లేని చిరస్మరణీయులు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ జన్మ నిరంతరం వెలిగే భగవద్గీత లాంటిదని పేర్కొన్నారు. ఆయన కుమారుడిగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కుటుంబ సభ్యులుగా ఉంటామని ఆయన అన్నారు. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తామని బాలకృష్ణ వెల్లడించారు.

"ఎన్టీఆర్ అనితర సాధ్యమైన పాత్రల్లో నటించి వాటికి ప్రాణం పోశారు. తన చిత్రాల్లోని పౌరాణిక పాత్రల్లో జీవించారు. మరెన్నో ప్రయోగాత్మక చిత్రాల్లో నటించారు. రాజకీయంగానూ చెరగని ముద్రవేశారు. తెలుగుదేశం పార్టీని స్థాపించారు. రాజకీయాలు దూరంగా ఉన్న వారందరినీ రంగప్రవేశం చేయించి ప్రజాపాలను చేపట్టారు. ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన రోజుల్లో ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయి." - సినీనటుడు బాలకృష్ణ

**కళామతల్లి ముద్దుబిడ్డ**

తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్ అని ఆయన కుమారుడు రామక్రిష్ణ పేర్కొన్నారు. నాన్న స్వర్గీయ ఎన్టీఆర్ ఆశీర్వాదం కోసం ఘాట్?కు వచ్చామన్నారు. యుగ పురుషుడు, కళామతల్లి ముద్దుబిడ్డ అని ఆయనను కొనియాడారు. సినీ రాజకీయాల్లో ఆయన ఎన్నో మరచిపోలేని సేవలు అందించారని పేర్కొన్నారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచ యవనికపై చాటి చెప్పారని వెల్లడించారు. మరణం లేని జననం ఎన్టీఆర్ అని ఆయన ప్రస్థావించారు.రోగులకు పండ్లు, బ్రేడ్లు : స్వర్గీయ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలిని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రేడ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?లో ముఖ్యమంత్రిగా ఆయన చేసిన ప్రజాసేవలు, బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. నిరుపేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం లాంటి ప్రజాసంక్షేమ పథకాలు జ్ఞాపకం చేసుకున్నారు.



# ఇళ్ల ముందు ధాన్యం పాతరలు

- పరిమాణం బట్టి యజమాని ఆస్తుల విలువ అంచనా

**టి మీడియా, జనవరి 18,శ్రీకాకుళం :**
వరి కోతల అనంతరం అన్నదాతలు ధాన్యాన్ని బస్తాలకు ఎత్తి ఇళ్లు, గోదాముల్లో భద్రపరుస్తారు. కానీ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాలు, సరిహద్దు ఒడిశా ప్రాంతాల్లో మాత్రం నేల మాళిగలు (పాతరలు), గాదెల్లో నిల్వ చేసే ఆచారం అనాదిగా వస్తోంది. ధాన్యాన్ని పాతరలో ముక్కబెట్టి బియ్యంగా మార్చి తింటే అనారోగ్య సమస్యలు తలెత్తవని రైతులు, ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. పాతర ధాన్యం ప్రత్యేక రుచి, సువాసన, కలిగి ఉంటుంది. బలవర్ధకమైన ఆహారంగా ఉపయోగపడుతుందని సులభంగా జీర్ణమవుతుందని స్థానికులు నమ్ముతున్నారు.

**అన్నం రుచిగా**

రైతులు ధాన్యంలో ఖర్చులకు కొంత అమ్ముకోగా ఏడాదికి అవసరమైనంత పాతర్లలో దాచిపెట్టుకుంటారు. 4 నుంచి 6 నెలల వరకు ఉంచిన తర్వాత బయటకు తీసి ముక్కిన ధాన్యాన్ని బియ్యంగా మారుస్తారు. వీటిని వండితే అన్నం రుచిగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. ఇంటి ముందు ధాన్యం పాతర పరిమాణం మేరకు యజమాని ఆస్తుల విలువను అంచనా వేస్తారు.

**రైతులకు అదనపు ఆదాయం**

శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం, కంచిలి మండలాల పరిధిలో



రైతుల ఇళ్ల ముందు నేలమాళిగలు దర్శనమిస్తాయి. ముండ్ల, ఘాటీ ముకుందపురం, కుంబరినౌగాం, గోకర్ణపురం, శాసనం, బూర్జపాడు, సన్యాసి పుట్టుగ, కేశుపురం, ఈదుపురం, ధర్మపురం, తులసిగాం, లొద్దపుట్టి, మశాఖపురం, బిర్లంగి, తోటూరు, అరకభద్ర, బాలకృష్ణాపురం, తేలుకుంచి, హరిపురం, పాయితారి, బెన్నుగానిపేట తదితర గ్రామాల్లో ఆరుబయట పాతరలు చక్కగా అలికి ముగ్గులు పెట్టిన తీరుతో కనువిందు చేస్తాయి.పాతరలో ముక్కబెట్టిన ధాన్యానికి పోషక విలువలు ఉండటంతో రైతులు ఈ విధానాన్ని అనుసరించడానికి ప్రాధాన్యమిస్తున్నారు. అధిక ధర ఇచ్చి కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతుండటంతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతోంది. అన్నం ముద్ద కాకుండా ఉండటంతో శుభకార్యాల్లో ఎక్కువగా ఉపయోగిస్తుంటారని రైతులు తెలిపారు. కూలీల కొరత కారణంగా కొందరు పాతర పద్ధతికి వెనకడుగు వేస్తుండగా గ్రామాల్లో ఇళ్ల ముందు ఖాళీ ప్రదేశాలు సీసీ రోడ్లు, కాలువలుగా మారుతుండటంతో ఈ విధానానికి స్వస్తి పలుకుతున్నారు.

**ఈ విధానంలో పాతర ధాన్యం**

పంట కోసిన తర్వాత ధాన్యాన్ని ఆరబెడతారు. ఇంటి ముందు నలుచదరపు ఆకారంలో సుమారు 6 అడుగుల పొడవు, వెడల్పులతో 7 అడుగుల లోతు గుంత(మాళిగ) తవ్వుతారు. ఈ గోతి లోపల చుట్టూ వరిగడ్డితో ఉల్తీ చుడతారు. అడుగున గడ్డివేసి, చుట్టూ వరిగడ్డి పెట్టి ధాన్యం నింపుతారు. తర్వాత పైన పూర్తిగా గడ్డివేసి మట్టితో కప్పుతారు. మట్టిలో నుంచి నీరు వెళ్లకుండా పేడతో శుభ్రంగా అలుకుతారు.

**ఇవీ ప్రత్యేకతలు**

ధాన్యాన్ని బయటకు తీశాక బియ్యంగా మార్చి నిల్వ చేస్తారు. ఆ మక్కిన ధాన్యానికి ఈ ప్రాంతంలో గిరాకీ ఎక్కువని రైతులు చెబుతున్నారు. ఈ ధాన్యంతో అన్నం వండితే ఉదయం వండినా రాత్రి వరకు చెడిపోకుండా ఉంటుందని రైతులు చెబుతున్నారు. ఇంటి ముందు పాతర ఉంటే వారికి గౌరవంగా ఉంటుంది. పాతర ధాన్యం అధిక పోషక విలువలు కలిగి ఉంటాయి. పాతరలో మగ్గడం ద్వారా బి12 అధికంగా లభించడమే కాక మెటాడికోల్ అనే పదార్థం తయారై "డి" విటమిన్ బియ్యానికి ఎక్కువ మోతాదులో అందిస్తుంది. ఇది షుగర్ స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఈ ధాన్యంలో 30 శాతం వరకు కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. గ్రామీణ ప్రాంత ప్రజలు ఇప్పటికీ ఈ ధాన్యాన్ని వాడుతుంటారు

# కొడుకును చంపి, తండ్రి ఆత్మహత్య

**టీ మీడియా,జనవరి 18, మంచిర్యాల :**
జిల్లాలోని జన్నారం మండలంలో దారుణం చోటు చేసుకుంది. రాంపూర్ గ్రామానికి చెందిన పలగాని భూమయ్య( 40 ), కుమారుడు కార్తిక్ ( 10 ) నివాసం ఉంటున్నారు. కుమారుడు పుట్టుకతోనే దివ్యాంగుడు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కొడుకును పోషించేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో దారుణానికి ఒడిగట్టాడుముందుగా కుమారుడి గొంతుకోసి చంపి అనంతరం తండ్రి కూడా గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు కోసం చేసిన అప్పులు తీర్చలేక, పని దొరకక ఈ ఘాతుకానికి పాల్పడినట్లు గ్రామస్థులు వివరించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.



# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- టిష్యు పేపర్‌పై మెసేజ్

**టీ మీడియా,జనవరి 18, ఢిల్లీ బ్యూరో:**
టాయిలెట్లో దొరికిన ఒక చిన్న టిష్యు పేపర్ ముక్క కలకలం సృష్టించింది. ఆకాశ మార్గంలో ఉన్న విమానాన్ని అర్ధాంతరంగా కిందకు దించేలా చేసింది. ఆదివారం ఉదయం ఢిల్లీ నుంచి బాగ్‌డోగ్రాకు వెళ్తున్న ఇండిగో విమానంలో ఈ హైడ్రామా జరిగింది. విమానం గాల్లో ఉండగా, వాష్‌రూమ్‌లోని ఓ టిష్యు పేపర్‌పై 'విమానంలో బాంబు ఉంది' అని రాసి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పైలెట్లు, సిబ్బంది క్షణం కూడా ఆలస్యం చేయకుండా పైలట్లు విమానాన్ని



ఉత్తర్?ప్రదేశ్ రాజధాని లఖ్?నవూకు మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.విమానం గాల్లో ఉండగా సిబ్బందిలో ఒకరు టాయిలెట్‌కు వెళ్లారు. అక్కడ ఒక టిష్యు పేపర్‌పై పెన్నుతో రాసిన రాతలు కనిపించాయి. 'విమానంలో బాంబు ఉంది' అని ఇంగ్లీష్‌లో రాసి ఉంది. అది చూడగానే సిబ్బంది గుండెలు అదిరిపోయాయి. వెంటనే ఈ విషయాన్ని పైలట్ల దృష్టికి తీసుకెళ్లారు. విమానంలో మొత్తం 237 మంది ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని భావించి 'ఎమర్జెన్సీ ప్రోటోకాల్లను అమలు చేశారు.

**లఖ్?నవూలో హైటెన్షన్**

ఉదయం 8:46 గంటలకు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ)కు ఇండిగో పైలట్ల నుంచి అత్యవసర సందేశం వెళ్లింది. విమానంలో బాంబు ఉందన్న సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దగ్గర్లోని లఖ్?నవూ విమానాశ్రయంలో ల్యాండింగ్‌కు అనుమతి కోరారు. అధికారులు వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉదయం 9:17 గంటలకు లఖ్?నవూలోని చౌదరి చరణ్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం (6జు 6650) సురక్షితంగా దిగింది. ల్యాండ్ అవ్వగానే విమానాన్ని ప్రధాన రన్-వే నుంచి దూరంగా ఉన్న 'ఐసోలేషన్ బే'కి తరలించారు.

**చుట్టుముట్టిన బలగాలు**

విమానం ఆగీ ఆగుతూనే భద్రతా బలగాలు దానిని చుట్టుముట్టేశాయి. సీఐఎస్ఎఫ్ బలగాలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగాయి. అంబులెన్సులు, ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచారు. ప్రయాణికులందరినీ అత్యవసరంగా కిందకు దించారు. వారి లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విమానంలోని ప్రతి మూలను బాంబ్ స్క్వాడ్ జల్లెడ పట్టింది.విమానంలో ప్రయాణిస్తున్న వారి వివరాలను అధికారులు వెల్లడించారు. మొత్తం 237 మంది విమానంలో ఉన్నారు. ఇందులో 222 మంది పెద్దవారు ఉన్నారు. 8 మంది చిన్నారులు ఉన్నారు. వీరితో పాటు ఇద్దరు పైలట్లు, ఐదుగురు క్యాబిన్ సిబ్బంది ఉన్నారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత విమానంలో ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

**పోలీసులు ఏమన్నారంటే?**

ఈ ఘటనపై కృష్ణానగర్ ఏసీపీ రజనీశ్ వర్మ వివరాలు వెల్లడించారు. "బాంబు బెదిరింపు సమాచారం కేవలం ఒక టిష్యు పేపర్ ద్వారా వచ్చింది. చేతి రాతతో రాసిన ఆ నోట్ టాయిలెట్‌లో దొరికింది. వెంటనే పైలట్ డీజీసీఏను, ఏటీసీని సంప్రదించారు. ప్రస్తుతం విమానంలో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు దొరకలేదు. ఎవరో కావాలనే ఇలా రాసి ఉంటారని అనుమానిస్తున్నాం. దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది" అని ఆయన స్పష్టం చేశారు.

**ఇండిగో ప్రకటన**

ఈ ఘటనపై ఇండిగో సంస్థ కూడా అధికారిక ప్రకటన విడుదల చేసింది. "ప్రయాణికుల భద్రతే మాకు ముఖ్యం. భద్రతా ముప్పు ఉందని తెలియగానే నిబంధనల ప్రకారం విమానాన్ని లఖ్?నవూకు మళ్లించాం. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా రిఫ్రెష్‌మెంట్స్ (అల్పాహారం) అందిస్తున్నాం. వారికి వేరే ఏర్పాట్లు చేస్తున్నాం. దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తున్నాం" అని ఇండిగో పేర్కొంది.